THE ANDHRA PATRIKA MADRAS.

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
వెల రు 5-0-0లు, ప్యాకింగ్‌పోస్టేజి రూ. 1-5-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మదరాసు 1.

ఆంధ్రపత్రిక

శ్రీ మధ్వగవద్గీత
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
ఆరవ ముద్రణము
వెల రు. 4-0-0 పోస్టేజి రు. 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd. No. M, 1118 సంపుటం 38. సంచిక 222 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO గురువారం 15-11-1951 వెల 1 అణా. హోమీ 0-1-2.

కాశ్మీర్ సమస్యపై భారతపాకిస్థాన్ ప్రతినిధులతో గ్రాహం చర్చలు

రష్యా ఆటంబాంబులు

సోవియెట్ పత్రికలో రష్యన్ రచయిత వ్యాసం

మాస్కో, నవంబరు 13: "తిన మీద ఆటంబాంబులను కురిపించే విమానాలకు 'విమాన వాహకనౌక'గా ఉంటున్న 'ఒక దేశాన్ని' హిరోషిమా మొదలు ఛిన్నాభిన్నం చేయటానికి కావలసిన ఆటంబాంబులు రష్యాదగ్గర ఉన్నవి," అని ప్రఖ్యాతి సోవియెట్ రచయిత ఇల్యా ఎరెన్‌బుర్గ్ చేసిన హెచ్చరికను నేడు ముందటి సారిగా సోవియట్ పత్రిక 'లిటరరీ గెజెట్' పూర్తిగా ప్రకటించింది.

నవంబర్ 2వ తేదీన వియన్నాలో జరిగిన శాంతిమహాసభలో ఉపన్యసిస్తూ పరెన్‌బుర్గ్ ఈ హెచ్చరికను చేశారు.

రెండేరెండు నెలల్లో 300 దళాల సన్నద్ధం

లండన్, నవంబర్ 13: యుద్ధం మొదలయిన రెండు నెలల్లో రష్యా దాదాపు 300 డివిజన్ల సేనను సన్నద్ధం చేయగలదు. ప్రస్తుతం స్థిరంగా ఉన్న 28 లక్షల సాయుధ బలగం కాక. అవసరం వచ్చిన వెంటనే మరి 120 లక్షలకు పైగా సుశిక్షితులను రష్యా పోగుచేయగలదు, 'ఆని ప్రపంచసాయుధ బలాల వార్షిక నివేదిక' అనే గ్రంథం (బ్రాసే ప్రచురణ) లో వ్రాయబడ్డది దీని కొత్త ప్రచురణ శుక్రవారం విలువడ్డది.

సోవియట్ నౌకాబలాన్ని గురించి ఆగ్రంథంలో 'రష్యా సబ్మరీన్ బలం బ్రహ్మాండమయినది' అని వ్రాయబడ్డది.

మూడోయుద్ధం వస్తే అది ఏవిధంగా ఉంటుందో వర్ణించే అధ్యాయంలో రష్యా మొట్టమొదట గ్రీస్, యుగోస్లావియాల మీద గట్టి దెబ్బ కొడుతుందనీ, కనీసం మొదటి ఘట్టాల్లోనటుకు స్కాండినేవియా, టర్కీల మీద పెద్ద దెబ్బ ఉండదనీ చెప్పబడ్డది.

మలయా కమ్యూనిస్టుల హత్యాకాండ

కౌలాలంపూర్, నవంబరు 13: కమ్యూనిస్టు దౌర్జన్యవాదులు నిన్న జహోర్ ప్రాంతంలో 5 గురు వ్యక్తులను ఖూనీచేశారు.

'నీటిపారుదల సౌకర్యాల అభివృద్ధి అతిముఖ్యం'

ప్లానింగ్ కమిషన్ సభ్యులకు డా॥ షాట్ సలహా

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

న్యూఢిల్లీ, నవంబరు 14: పూరిళ్ళ ప్రణాళికలు వేయడంకంటే, పనులు జరగడం ముఖ్యం అని ప్రఖ్యాతిజర్మన్ ఆర్థికవేత్త డా॥ షాట్ నేడిచ్చిన ప్లానింగుకమిషన్ వారితో గోష్ఠిజరిపిన సందర్భంలో అన్నారు.

ప్రభుత్వం ఏయే కార్యక్రమాలను ముందు అమలుజరపాలో ఏయే లక్ష్యాలను ముందుసాధించాలో డా॥ షాట్ నిర్వచిస్తారు.

ప్లానింగుకమిషన్‌వారు వ్యవసాయానికి ప్రాముఖ్యం ఇవ్వడాన్ని ఆయన మెచ్చుకున్నారు. నీటిపారుదల సౌకర్యాలను పెంపొందించాలని పట్టుదల వహించడాన్ని హర్షించారు. ఇండియా వంటి దేశాలు ముందునీటిపారుదల సౌకర్యాలు సుష్టుగా పెంపొందేటట్లు చూసుకోవలసివుంది. పరిశ్రమ లంటారా, వాటిసంగతి ఆ తర్వాతచూచుకోవచ్చు. మరి యీ నీటిపారుదల వ్యవహారంలో కూడా చిన్నప్రాజెక్టులకు మంచిప్రాముఖ్యం ఇవ్వాలి. వీటిని పూర్తిచేయడానికి అవసరమైన ధనాన్ని రిజర్వుబ్యాంకు జారిచేసేటట్లు చూచినా, అందువల్ల నష్టంయేమీకల్గదు అని ఆయనఅన్నారు.

ప్రస్తుతానికి తానైతే, పరిశ్రమలను పారిశ్రామికులను గూర్చి పట్టించుకోనే పట్టించుకోనని ఆయనకమిషన్ వారికి చెప్పారు. కొంతకాలంపాటు పరిశ్రమలను పారిశ్రామికులకే వదిలివేయాలి. ఆ వదిలివేయడం యెందాకాంటే, ఆహారం సమృద్ధిగా దేశంలో పండే సాధ్యకౌశంకశేటంతవరకూను. నిజానికి ఆహారధాన్యాలకోసం ఇతరదేశాలమీద ఆధారపడటం, స్వాతంత్ర్యాన్ని చంపుకోవడమే అవుతుంది. అదీకాక వ్యవసాయం అభివృద్ధిచెందక పోతే, పరిశ్రమలుకూడా అభివృద్ధిలోకి రావు అని డా. షాట్ వివరించారు.

అట్లా అని పరిశ్రమలను, పారిశ్రామికులను నిరోధం చేసుకోవడం గూడా తగదని డా॥ షాట్ హెచ్చరించారు.

అవసరమైతే వాటి అభివృద్ధికి కోహదం ఇస్తూ వుండాలని, పరిశ్రమల అభివృద్ధికి గాని, మరి ఏఇతర అభివృద్ధి కార్యక్రమాలకు గాని, విదేశీ పెట్టుబడి మీద ఆధారపడి వుండటం తగదని దేశంలో సుస్థిర ప్రభుత్వం ఏర్పడి వున్నవాడు, విదేశీ పెట్టుబళ్ళే కాకుండా, దేశీయమైన పెట్టుబడి కూడా వాటి అంతట అవిముందుకు వస్తాయని, ఆయన చెప్పారు.

దేశంలో పెట్టుబడి అవకాశాలను సమీకృతం చేసి, ఉత్పత్తిని అధికం అయ్యేటట్లు చేయడానికి ఎట్టి చర్యలు అవలంబించ వలసి వుంటుందో, డా॥ షాట్ ఈ సందర్భంలో వివరించారు. చిన్న చిన్న ప్రాజెక్టులను, ప్రణాళికలను అమలు జరపడానికి అప్పులను, సగదును సమకూర్చు కోవడంవల్ల, ద్రవ్యం ఉల్బణత్వాన్ని పొందుతుందన్న భయం ఏర్పడదని, అల్పమైన నిల్వలను, బయట పెట్టకుండా దాచి వుంచిన డబ్బును ఆకర్షించడానికి బేరర్ బాండ్ అర్డర్ ను ఏర్పాటు చేయడం ఒక మార్గమని ఆయన సూచించారు.

వ్యవసాయపు పంటల ధరలను స్థిరంగా వుంచేటట్లు చూడటం మంచిదని, తక్కువ వడ్డీకి రైతులకు అప్పులు లభించేటట్లు చూడటం అవసరమని ఆయన చేసిన సూచనలు మరికొన్నివున్నాయి.

జరిగిన 12 ఏండ్లలోను ఇండియా పారిశ్రామికంగా బాగా అభివృద్ధి పొందిందని డా. షాట్ అన్నారు. రైల్వేలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం, కొత్త పరిశ్రమలను అనేకం నెలకొల్పడం ఈ అభివృద్ధికి చిహ్నాలుగా ఆయన పేర్కొన్నారు.

ఫిలిప్పీన్స్‌లో కమ్యూనిస్టు అశాంతి

మనిలా, నవంబరు 13: ఫిలిప్పీన్సులో ఎన్నికలు జరగకుండా కమ్యూనిస్టులుచేసే ప్రయత్నాలను నిరోధించడానికి ప్రభుత్వ విమానాలు, కేంద్రీయాజాన్‌లో దళాలకు దిగాయి

ఫిలిప్పీను దీవుల్లో ఈ సందర్భంలో జరిగిన అల్లరులకు ఫలితంగా ఒక రాజకీయనాయకుడు, మరి ఇద్దరు సామాన్యులు చనిపోయినట్లు వార్తలు వస్తున్నాయి.

కమ్యూనిస్టు మూకలు తమ విద్రోహ చర్యలతో పోలింగు కేంద్రాలను పాడు చేయకుండా చూచేందుకు జరుగుతున్న ఈ దళాలను ఫిలిప్పీనుల రక్షణమంత్రి స్వయంగా నడిపిస్తున్నారు.

15-వ తేదీనుంచి పారిస్‌లో ప్రారంభం

ఉభయరాజ్య ప్రతినిధులకు సమితి మధ్యవర్తి ఆహ్వానం

పారిస్, నవంబర్ 14: కాశ్మీర్ వ్యవహారంలో సమితి మధ్యవర్తిగా వ్యవహరిస్తున్న డా॥ ఫ్రాంక్ గ్రాహం భారత ప్రతినిధి బి. ఎన్. రావు, పాకిస్థాన్ ప్రతినిధి జఫ్రుల్లాఖాన్‌లను గురువారం పొద్దున తినను కలుసుకోవలసిందిగా ఆహ్వానించినట్లు అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది. ఈ సమావేశం ప్రస్తుతం సమితి సభ జరుగుతున్న పాలియో భవనంలో జరుగుతుంది.

జమ్మూ-కాశ్మీర్ ప్రాంతాన్ని సైన్యరహితంగా చేసే ఒప్పందాన్ని సానుకూలపరిచే నిమిత్తం ఇంకా ప్రయత్నించవలసిందని భద్రతా మండలి శనివారంనాడు చేసిన తీర్మానాన్ని పురస్కరించుకుని గ్రాహం ఈ ఆహ్వానాలను పంపారు. ఈ సంప్రదింపుల ఫలితాలను ఆశువారాలలోపుగా తనకు తెలియజేయ వలసినదని భద్రతా మండలి ఆయనకు ఆదేశించి ఉన్నది.

భారతసేనల తగ్గింపుకు కాశ్మీరీప్రజల ఆందోళన

న్యూఢిల్లీ, నవంబరు 12: యుద్ధరంగ సమీప ప్రాంతాల్లో స్థానికప్రజలలో భారతసైన్యం ఉన్నంతసామరస్యంగా ప్రపంచంలో బహుకొద్దిసేనలు మాత్రమే మెలిగి ఉంటవని యు. పి. ఐ. ప్రత్యేక విలేఖరి ఇటీవల నే అక్కడ సంచరించివచ్చిన మీదట తెలియజేస్తున్నారు. మూడున్నర సం॥లనుంచి భారతసేనలు కాశ్మీరులో ఉన్నప్పటికీ ఒక్క అత్యాచారం జరగలేదు. భారతసేనలు తాము వాడుకునే ప్రతివస్తువును న్యాయమైన ధర ఇచ్చి కొనుక్కుంటున్నారు.

కొంతకాలం కిందట, పాకిస్థానులో యుద్ధోన్మాదం తారమండలాన్ని అంటకముందు, ఇండియా తన సేనల్లో అధికభాగాన్ని కాశ్మీరునుంచి ఉపసంహరించింది. అప్పుడు అనేకమంది ప్రజలు ఆందోళనపడ్డ, సేనలను ఎందుకు తగ్గిస్తున్నారు. మిగిలిన సేనలు మరొకదాడివస్తే తిప్పికొనగలవా అని అధికారులను ప్రశ్నించారు. ఈ విషయాన్ని యుద్ధరంగ సమీపంలో నివసిస్తున్న ప్రజలే తెలియజేశారు.

ప్రజాపరిషత్ కోరిక

శ్రీనగర్, నవంబరు 12: భారత పార్లమెంటులో కాశ్మీరుకు ప్రత్యేకించబడ్డ ఆరుస్థానాలను న్యాయమయిన ఎన్నికలద్వారా భర్తీచేయవలెనని కాశ్మీర్ ప్రజాపరిషత్ పార్టీ నిన్న విజ్ఞప్తి చేసినది.

రిజర్వ్‌బ్యాంకు వడ్డీరేటు పెంపకం

బొంబాయి, నవంబర్ 14: నవంబర్ 15 నుంచీ రిజర్వు బ్యాంకి వడ్డీరేటు 3% నుంచి 3½% కు పెంచబడుతుందని నేడు ప్రకటించబడ్డది.

'ఈజిప్టునుంచి బ్రిటిష్‌వారు వైదొలగే వరకూ పోరాటం సాగుతుంది'

ప్రధాని నహాస్ పాషా హెచ్చరిక



కెయిరో, నవంబరు 13: బ్రిటిష్‌వారు ఈజిప్టునుండి వైదొలగే పర్యంతం, ఈజిప్టు ప్రజలు పోరాటం కొనసాగించగలరనీ, జాతీయ లక్ష్యాలు సాధించకుండా బ్రిటన్‌తో సమాధానపడడం జరుగదనీ ఈజిప్టు ప్రధాని ముస్తఫాఎల్ నహాస్ నేడు ప్రకటించారు.

ప్రస్తుతం ప్రభుత్వం నిర్వహిస్తున్న వాఫ్దిస్టుపార్టీ స్థాపకుడు సాదూద్ జగ్‌లుల్ పాషా గోరీపద్ద ఈ గోజున బ్రహ్మాండమైన బహిరంగసభ జరిగినది. ఆ సమావేశంలో ప్రసంగిస్తూ నహాస్ పాషా ఇంకా ఇలా చెప్పారు:—

సూయజ్ కాలువ ప్రాంతంలోని బ్రిటిష్ సైన్యాలను ప్రతిఘటించే ఉద్యమం నిరంతరాయంగా కొనసాగుతుంది.

"పశ్చిమరాజ్యాల ప్రతిపాదనలకు అనుగుణంగా సెలకొల్పబడే మధ్యప్రాచ్య రక్షణవ్యవస్థ పరిణామంగా వలస పరిపాలనా విధానంకన్న దారుణమైన పరిస్థితి ఏర్పడుతుంది. పశ్చిమదేశాలు అరబ్ రాజ్యాల క్షేమాన్ని, లక్ష్యాలను పరిగణించకపోవడం ప్రమాదం తెచ్చిపెట్టుకోవడమే కాగలదు. పశ్చిమరాజ్యాల వాగ్దానాలు నమ్మి అరబ్ రాజ్యాలు మోసపోకూడదు.

"జాతీయ స్వాతంత్ర్యము, సైల్ నదీలోయ స్వాతంత్ర్యము, ఫరూక్ రాజు సార్వభౌమాధికారం క్రింద సూడాన్, ఈజిప్టులను ఐక్యం చేయడము, ఈజిప్టునుండి బ్రిటిషు వారు వైదొలగేటట్లు చేయడము మన లక్ష్యాలు."

నహాస్‌పాషా చెసిన ప్రసంగాన్ని దేశంలోని రేడియో కేంద్రాలన్నీ ప్రసారంచేసినవి. ఈజిప్టు స్వాతంత్ర్యసమర వార్షికోత్సవ సందర్భంలో ఈ రోజున అలెగ్జాండ్రియాలోను, ఇతర నగరాలలోను బ్రహ్మాండమైన ప్రదర్శనాలు జరిగినవి. కెయిరోలో కూడా ఇట్టి ప్రదర్శనం జరుగనున్నది. నహాస్‌పాషా ప్రసంగంద్వారా బ్రిటను విషయంలో ఈజిప్టు సుదృఢమైన వైఖరి అవలంబించగలదని స్పష్టమౌతున్నట్లు పి. టి. ఐ. విలేఖరి వ్రాస్తున్నాడు. ఇది బ్రిటన్‌కు "అంతిమ హెచ్చరిక" వంటిదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

సూయజ్ కాలువపొడవునా బ్రిటిష్ సైన్యాలు ఈ రోజున సర్వసన్నద్ధంగా ఉన్నవి. అలెగ్జాండ్రియాలో జరిగిన ఊరేగింపులో దాదాపు ఒక లక్షమంది ప్రజలు పాల్గొన్నారు.

బ్రిటిష్ సైనికుల కుటుంబాలు

పోర్ట్‌సయీద్, నవంబరు 13: ఈ రోజున సూయజ్ కాలువ ప్రాంతంలోని బ్రిటిష్ సైనికుల కుటుంబాలను బ్రిటక్‌కు పంపడం ప్రారంభమయినది. దాదాపు 800 మంది స్త్రీలు, పిల్లలు "అట్లాంటిక్" నౌకలో సౌదాంప్టన్‌కు బయలుదేరారు. కాలువప్రాంతంలో కాంటోన్మెంట్సుకు వెలుపల ఉన్న బ్రిటిషు కుటుంబాలన్నిటిని క్రమంగా మరికొలది వారాలలో బ్రిటన్‌కు పంపివేయడం జరుగుతుంది.

'తెలంగాణా ముఖ్య సమస్య భూసమస్యే: అదే దేశసమస్య'

ఢిల్లీ విలేఖరులగోష్ఠిలో వినోబాభావే వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 13: "తెలంగాణాలో నే నెదుర్కొన్న సమస్య రేపో మాపో దేశమంతటి ఉత్పన్నమయ్యేదేననీ, దాన్ని ఎదుర్కోడానికి మనం సిద్ధంగా వుండికతప్పదనీ నా గాఢవిశ్వాసం," అని భూదానయజ్ఞం సందర్భమున నర్యటిస్తూ నేడు ఇక్కడికి వచ్చిన ఆచార్య వినోబాభావే ఉద్బోధించారు.

బాబాన నేటి మధ్యాహ్నం రాజఘాటులో కిటకిటలాడుతూవున్న పత్రికా ప్రతినిధుల సభలో ప్రసంగిస్తూ చెప్పారు. ఆచార్యుని చూడటానికి వచ్చిన అభ్యాగతుడు డా॥ రాజేంద్రప్రసాద్ ప్రసంగం జరిగినంతి కాలం వారి ప్రక్కను ఉపవిష్టులైనారు.

ఆచార్యుడు ఇలా అన్నారు: తెలంగాణాలో కమ్యూనిస్టుల విజయానికి కారణాలు తెలిసికొన ప్రయత్నించి అసలు సమస్య భూసమస్య అనే నిర్ణయానికి వచ్చాను. భూసమస్య యావద్భారత సమస్య. ప్రపంచ సమస్య కూడా. తెలంగాణా రాజాకార్ల పాలనములో వుండడంవల్ల కమ్యూనిస్టులకు మంచి అవకాశాలు కలిగినవి. ప్రజలను రజాకార్ల పీడనుండి విముక్తి చేయ వారు ప్రయత్నించటం వల్ల ప్రజలు వారిని మిత్రులుగా భావించారు. తమకు సహాయం చేస్తారని తలచారు. కమ్యూనిస్టులవల్ల తెలంగాణా ప్రజలు లాభపడినమాట మాత్రం వాస్తవమే. నేను విచారించి అన్నిటినిమూలమైన సమస్య భూసమస్య యని కనుగొని, ఆవిషయం ప్రజలకు తెలిపినప్పుడు వారు గ్రహించారు. నాభూదాన యజ్ఞ సంకల్పం భగవత్ ప్రేరితము. మాకు భూమి యివ్వండి అని ఒకవాడు తెలంగాణాలో ఒక గ్రామప్రజలు నన్ను అడిగారు. వీరికి భూమి యివ్వాలని ప్రభుత్వంవారిని కోరేబుద్ధి నాకు అప్పుడు కలిగింది కాని కొంచెం ఆలోచించగా తనకు భూమి కావాలని ప్రతి గ్రామప్రజలూ కోరుతారని, భూరహిత్యసమస్య పరిష్కారం కావాలంటే ప్రజలే దానిని పరిష్కరించాలనితోచింది. ఆగ్రామంలో జరిగిన సభలో భూమి యివ్వాలిందని కోరగా ఒకరు 100 ఎకరాలు ఇచ్చారు. నాకు ఆశ్చర్యమైంది. తరువాతి నేను ప్రజలను ఉత్సహించి రెండు తెలంగాణాలో అనేకవేల ఎకరాలు సేకరించాను. ప్లానింగ్ కమిషను నివేదికపై నేను చేసిన వ్యాఖ్యను పురస్కరించుకొని పండిత నెహ్రూగారు నన్ను ఢిల్లీకిరమ్మనిగా నేను వచ్చాను.

ప్రధాని నెహ్రూ 62-వ జన్మదినోత్సవం

స్టాలిన్ సందేశం: మిత్రుల శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, నవంబరు 14: ప్రధాన మంత్రి పండిత నెహ్రూకు నేడు 61 ఏండ్లునిండి, అరవై రెండో ఏడువచ్చింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మార్షల్ స్టాలిన్ పరాసరినెహ్రూకు అభినందనసందేశాన్ని పంపారు.

రాష్ట్రపతి రాజేంద్రబాబు, భారత ప్రభుత్వంతాలూకు ఇతర మంత్రులు, కాంగ్రెస్ నాయకులు ఆయన్ను కలుసుకొని, తమ అభినందనలను తెలియపర్చారు. ఎంతోమంది కాంబినీకులు, అనేకమంది బడిపిల్లలు, విద్యార్థులు ఆయనదర్శనం చేసుకున్నారు.

నెహ్రూ యీ రోజున చాలా పొందలకడనే లేచి రెండు గంటలపాటు తిన్ను దర్శించడానికి వచ్చిన వారితో గడిపారు. ఆ తర్వాత 9 గం. 45. ని. లకు ఆచార్య వినోబాభావేను కలుసుకోడానికి గాను రాజఘాట్‌కు వెళ్ళారు.

నెహ్రూ, ప్లానింగు కమిషన్‌లోని ఇతర సభ్యులు నేడు ఆచార్య భావేతో పంచవర్ష ప్రణాళికను గూర్చి చర్చించారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు నేపాల్‌లో కొత్త ప్రభుత్వం

రేపో మాపో ఏర్పడనున్నదని ఖట్మండూ రాజకీయవర్గాల విశ్వాసం

ఖాట్మండూ, నవంబర్ 13: నేపాలీ కాంగ్రెస్ అధ్యక్షుడు మాతృకా ప్రసాద్ కోయిరాలా అధ్యక్షతన 48 గంటల్లో కొత్త నేపాల్ ప్రభుత్వం ఏర్పడవచ్చునని ఇక్కడి రాజకీయ వర్గాలు విశ్వసిస్తున్నారు.

నేటి సాయంత్రం అత్యావసరంగా ప్రారంభమయిన నేపాలీ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం మంత్రివర్గంలో తమ తమ ప్రతినిధుల చేర్పును ఖాయపరచవచ్చును. ఈ కొత్త ప్రభుత్వంలో అధిక సంఖ్యాకులు నేపాలీ కాంగ్రెసు వాదులుగా నేఉంటారని తెలుస్తున్నది.

ఎం. పి. కోయిరాలా గారికి మహారాజు దగ్గర నుంచి ఇంకా అధికారరీత్యా ఆహ్వానం రాలేదు కాని, అది రాక తప్పదని రాజకీయ వర్గాలు భావిస్తున్నారు.

కోయిరాలాగారు ఈ వేళ నేపాలీ కాంగ్రెసుకు ప్రతికూలంగా ఉన్న ఇతర రాజకీయ నాయకులను కొందరిని కలుసుకుని ఈ విషయమై ప్రస్తావించి చూశారని తెలుస్తున్నది. ప్రస్తుతం నేపాలీ కాంగ్రెసు నే సంఘటితే పద్ధచటం, ఉత్తేజ పరచటం అవసరమయినది. ఇందుకోసం ప్రస్తుత కాంగ్రెస్ మంత్రుల్లో కొందరు అధికారంలో నుంచి తప్పుకోవచ్చును.

నేపాలీ కాంగ్రెసును ప్రతిఘటించే రాజకీయవర్గాల్లో ప్రస్తుత పరిస్థితిని గురించి ఇంకా నిశ్చితాభిప్రాయాలు ఏర్పడినట్లు లేదు. వారిలో చాలామంది- కె. ఎన్. సింగ్ మినహా-నిన్న విడుదల చేయబడ్డారు. వారు ఇంకా పరిస్థితి పూర్తిగా ఆకళింపు చేసుకోలేదు.

సింగ్ విడుదలకు ఆందోళన

నేపాల్ కాంగ్రెసువాదుల్లో ఒక వర్గంవారు కె. ఎన్. సింగునుకూడా విడుదల చేయాలని ఉద్ఘాటిస్తున్నారు. కె. ఎన్. సింగ్ కిందటి సం॥ నేపాలీ కాంగ్రెసు విప్లవంలో ప్రముఖపాత్ర నిర్వహించారనీ, ప్రస్తుతం విడుదల చేయబడ్డ 'పూర్వాదళ్' నాయకుల కన్నా ఆయన ప్రమాదకారి కాదనీ వారు వాదిస్తున్నారు.

నేపాలీ కాంగ్రెసుతో సహకరిస్తున్న భారతి మంషేర్ జంగ్ రాణా నిన్న సాయంత్రం స్వాగతం ఇస్తూ ఏర్పాటు చేసిన సభలో ఆయన కొరుమీద రాళ్లు కొట్టబడినట్లు తెలుస్తున్నది.

ఇంకా అధికారంలో ఉండాలని రాణా వాంఛ

ప్రధాని మోహన్ షంషేర్ జంగ్ బహదూర్ రాణా రాజీనామా ఇచ్చినట్లు నేడు మహారాజు చేసిన ప్రకటనలో, మోహన్‌షంషేర్ కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటానికి సంసిద్ధతను వెల్లడించినట్లు చెప్పబడ్డది.

విడుదల అయిన రాజకీయ నాయకులు రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాలనీ, కొత్త ప్రభుత్వం ఏర్పడేవరకూ పాత ప్రభుత్వమే ఉంటుందనీ ఆ ప్రకటన తెలియజేసినది.

పాతమంత్రివర్గంలో ఉన్న నేపాలీ కాంగ్రెసు సభ్యులంతా 11 వ తేదీన రాజీనామా ఇచ్చారు.

దక్షిణాఫ్రికా భారతీయ సమస్యకు సమితి ఎజెండాలో స్థానం

పారిస్, నవంబరు 13: దక్షిణాఫ్రికా భారతీయుల కష్టనిష్ఠురాలను గూర్చిన సమస్యను సమితి ఎజెండాలోంచి తొలగించాలని దానిని ఆఫ్రికా ప్రతినిధి తెచ్చిన ప్రతిపాదనను సర్వసభ్య మహాసభవారు తిరస్కరించారు.

ప్రతిపాదనకు వ్యతిరేకంగా 40 మంది, అనుకూలంగా ఒక్కరు ఓటు చేసారు. 12 మంది తటస్థంగా ఎటూ ఓటు చేయకుండా వూరుకున్నారు.

జర్మనీ అంతటా స్వతంత్రమైన ఎన్నికలు జరపడానికి నిబంధనన్నా పన్నుకోమో విచారించడానికి ఒక కమిషను నియమించడానికి సభ్యుల రాజ్యాల పథకం, కోమిన్‌ఫారం దేశాలమీద యుగోస్లావియా ఫిర్యాదులు, 1945 నీకో-సోవియట్ సంధిని గూర్చి జాతీయ చైనా ఆరోపణలు- ఈ మూడూ అంశాలు ఎజెండాలో చేర్చబడకుండా చూడాలని, రష్యా ప్రయత్నించిందికాని, ఆ ప్రయత్నం సాగిగాలేదు. నాటిని గూడా ఎజెండాలో వుంచడానికి సమితి సర్వసభ్య సమావేశం నేడు అంగీకరించింది.

ఆచార్య వినోబాభావేకు రాజేన్‌బాబు భూదానం

న్యూఢిల్లీ, నవంబరు 14: భూమి లేనివారికి భూమి యివ్వడానికిగాను ఆచార్య భావేకు యిచ్చిన భూమి దానం చేసినవారిలో రిపబ్లిక్ అధ్యక్షుడు ప్రథముడు. తన స్వంత భూమిలో కొంత భూమిని ఆచార్య భావేగారికి విరాళంగా యిస్తున్నట్లు గత రాత్రి రాజఘాట్‌లో ఆచార్య భావే జరిపిన ప్రార్థన సభలో డా॥ రాజేంద్రప్రసాద్ ప్రకటించారు. ఆచార్యుని అనుచరులలో ఒకడైన బాలు అనువాడు దాదాపు ఏడాదిన్నర కిందట తన ఎస్టేటు నుండి తన భూమిని ఎంచుకోవాలని ఆచార్యుడు ప్రార్థించాడు.

ఢిల్లీ వాసులు, ఢిల్లీ పరిసర ప్రాంతవాసులు అనేకులు భూమి దానం చేసినట్లు తరువాత ప్రకటించారు. భావేగారి ఉద్యమానికి 578 ఎకరాలు లభించినట్లు దూస్సినుండి తంతివార్త వచ్చింది.

తన శిరోజములకేదిమంచిదో ఆ మెకు తెలియును.

మీకు తెలియునా?

(కేశవర్ధిని వాడినవారిలో ఒకరి తలఫోటో. టచింగుచేయనిది)

తెలియకపోతే ఆమె మార్గము ననుసరించి ఇప్పటినుండే మీ శిరోజములకు కేశవర్ధిని వాడండి. ఈ కేశసంవర్ధన సర్వకాలము మీ సొమ్మే అవుతుంది.

క్రమము తప్పకుండ కేశవర్ధిని వాడితే, అది వెంట్రుకల పొడవును, కాంతిని వృద్ధిపరచుటే కాక, మధ్యవయసు మళ్ళేవరకు తలవెంట్రుకలు నిండుగాను తుమ్మెదరెక్కలవలె నల్లగాను నిగనిగ లాడునట్లును వుండేలాగున చేయును.

కేశవర్ధిని

కేశవర్ధిని వాడి అందమైన కురులను పెంచుకొనండి.

గంటల పంచాంగం

ఖర సం॥ కార్తిక బ॥ విదియ

1951 సం॥ నవంబరు 15 గురువారం

గురు॥ విదియ రా 12-14 గో రా 12-3 మధ్యం స 8-21 ల 5-5 కు.

బు॥ తదియ నవంబరు 16 శుక్రవారం శు॥ తదియ రా 2-19 న్యు రా 2-37 మధ్యం ఉ 6-15 ల 8-1 కు.

ఆంధ్రపత్రిక

ఒకరు లేయివ యునరించిన పరిపాలన, యుప్రియము తన మనంబున కగు దా నారులకు పలిపేయబడినికి పరాయణము పరమధర్మపథముం కెలన్. (మహాలాంతము)

ఖర సం॥ కార్తిక బ॥ విదియ

గురువారం

నేపాల్ సమస్య

నేపాల్ రాజకీయాలు మళ్లీ యావత్ప్రపంచ దృష్టినీ ఆకర్షిస్తున్నవి. దాదాపు సంవత్సరం క్రితం నేపాలు మహారాజు దేశంవదలి న్యూఢిల్లీలో తల దాచుకున్నప్పుడు, నేపాల్ జాతీయ కాంగ్రెస్ సైనిక చర్యలు జరిపి, విజయాన్ని సాధించలేక నేపాల్ సమస్యల పరిష్కారానికి భారత ప్రభుత్వ సహాయాన్ని అర్థించడం జరిగింది. అప్పట్లో నెహ్రూ ప్రభుత్వం పట్టుదలవల్ల మోహన్ షంషేర్ జంగు త్రిభువన వీర విక్రమసింగ్‌ను తిరిగి రాజుగా స్వీకరించి, పరిపాలనలో కాంగ్రెస్ నాయకులకు కొంతభాగం ఇవ్వడానికి అంగీకరించాడు. రాణా వర్గానికీ, కాంగ్రెస్ వర్గానికి మంత్రివర్గంలో సమాన స్థానాలు ఉండాలనీ, 1952 ఆఖరులోగా నేపాల్ రాజ్యాంగాన్ని తయారుచేసేందుకు రాజ్యాంగ పరిషత్తు ఏర్పడాలనీ భారత ప్రభుత్వం చేసిన సూచనను మూడు పక్షాలవారూ అంగీకరించారు.

హృదయ పరివర్తన వలనగాక, కేవలం పరిస్థితుల ప్రాబల్యంవల్లనే త్రిభువన వీర విక్రమ సింగ్, మోహన్ షంషేర్ జంగ్ రాణా, బి. పి. కొయిరాలా వర్గాలు ఆ రాజీకి అంగీకరించినట్లు క్రిందటి అయిదారు మాసాల సంఘటనలు స్పష్టం చేస్తున్నవి. టిబెట్‌పై కిమ్యూనిస్టు చైనా దండెత్తడం, దేశంలో పరిస్థితులు ఆందోళనకరంగా ఉంటం చూచి, భారత ప్రభుత్వం నేపాల్‌లో శాంతి ఏర్పడ్డం అత్యావసరంగా భావించి వివిధ పక్షాలమధ్యా రాజీ చేయడానికి ప్రయత్నించింది. ఆ రాజీ వల్ల నేపాల్‌కు రాజా త్రిభువన వీర విక్రమసింగ్ తిరిగి రాజు కాగలిగారు. నేపాల్ జాతీయ కాంగ్రెస్‌కు కొంత అధికారం లభించింది. కాని దేశంలో శాంతి మాత్రం ఏర్పడలేదు. పశ్చిమ ప్రాంతంలో తిరుగుబాట్లు, ఇతర ప్రాంతాల్లో అల్లరులూ ఎక్కువగా జరుగుతూనే ఉన్నవి. హోం శాఖా మంత్రిఅయిన కాంగ్రెస్ ప్రతినిధి పరిస్థితిని అదుపులో ఉంచలేక పోయినాడు. ఈ అల్లరులకు రాణావర్గ ప్రచ్ఛన్న ప్రోత్సాహం వుంటున్నట్లు ఆరోపించారు. నేపాల్ కాంగ్రెస్‌లోని అతివాద పక్షం ప్రభుత్వంతో సహకరించని నిరాకరించింది. ప్రభుత్వం నుంచి రాణావర్గాన్ని పూర్తిగా తొలగించాలని ఈ వర్గం పట్టుబట్టింది. ఇప్పటికీ ఈవర్గనాయకుడైన రెగ్మీ కారాగార బద్ధుడయ్యే వున్నాడు. అధికారంలో వున్న కాంగ్రెస్ ప్రతినిధులను అల్లరి పాలుచేసి వారు ప్రభుత్వ బాధ్యతను నిర్వహించగల సమర్థులు కారని ఋజువు చేయడానికి అతివాద, ప్రతీప వర్గాలు సమష్టిగా, సంయుక్తంగా కృషి చేస్తూ వచ్చినవి. పరిపాలనానుభవం లేక పోవడంవల్ల, ప్రజా సామాన్యంపై విశేష ప్రావీణ్యం లేకపోవడంవల్ల, రాణావర్గం పూర్తిగా సహకరించని కారణంగా, మంత్రి వర్గంలోని కాంగ్రెస్ వాదుల స్థితి రోజు రోజుకూ అధ్వాన్నమైపోతున్నది.

ఈ పరిస్థితినుంచి గౌరవప్రదంగా బయటపడేందుకు కొయిరాలా వర్గానికి ఉన్నది ఒక్కటే మార్గం. అది తమ పదవులకు రాజీనామాలివ్వడం. వీరు తమ మంత్రిపదవులకు రాజీనామా ఇచ్చిన విధానం చూస్తే అటు రాణావర్గం, ఇటు కాంగ్రెస్‌వర్గం కూడా ఏక మంత్రివర్గంలోని రెండు వర్గాలుగానే ఇంతకాలం వ్యవహరిస్తూ వచ్చినట్లు కన్పిస్తుంది. మంత్రివర్గంలో ఎవరెవరి స్థాయి ఎలాంటిది, ఎవరికి ఏఅధికారం ఉండాలి? ప్రధాన మంత్రి సర్వసేనానిగా కూడా ఉండవచ్చునా మొదలైన అంశాలపై పేచీ వచ్చినప్పుడు పండిట్ నెహ్రూ జోక్యం కల్గించుకొని, ఇరు పక్షాలకూ రాజీ చేశారు. తిరిగి ఇప్పుడూ అదేవిధంగా జోక్యం కల్గించుకోవలసిన పరిస్థితులు ఏర్పడ్డవి. నేపాల్ రాణాలు, న్యుమింటాంగ్ చైనాలోని 'వార్ లార్డ్స్', ధోరణిలో వ్యవహరించడానికి ఇంతవరకూ అలవాటు పడ్డారు. నేపాల్ కాంగ్రెస్ నాయకులకు అటు దేశంలో పలుకుబడీ లేదు, ఇటు పరిపాలన అనుభవమూ లేదు. రాణావర్గానికీ, కాంగ్రెస్ వర్గానికీ ఏర్పడ్డ విభేదాలను ఉపయోగించుకొని నేపాల్ మహారాజు రాణా వర్గాన్ని పదభ్రష్టం చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు కన్పిస్తుంది. లేకుంటే కొయిరాలా ప్రభృతులు ప్రధాన మంత్రికి సమర్పించ వలసిన రాజీనామాలను, సరాసరి తనకే సమర్పింపగా వాటిని అంగీకరించడం జరగదు.

త్రిభువన వీర విక్రమసింగ్ మహారాజు ఈవిధంగా వ్యవహరించినప్పుడు ప్రధానమంత్రి పదవికి రాజీనామా ఇవ్వడం కంటే మోహన్ షంషేర్ జంగు బహదూర్‌కు చేయగల్గింది ఏమీ లేదు. టిబెట్‌లో స్థావరాలు ఏర్పరచుకుంటున్న కమ్యూనిస్టు చైనా సైనికులు దాదాపు భారత సరిహద్దుకు సమీపించిన సమయంలో నేపాల్‌లో తిరిగి ఈ అల్లరులు ప్రారంభం కావడంబట్టి, నేటి రాజకీయ ప్రతిష్టంభనకు కేవలం స్థానిక సమస్యలు గాక ఇతర సంఘటనలు కూడా కారణమై వున్నట్లు భావించవలసి వస్తున్నది. సైనిక నియంతృత్వానికి అలవాటుపడిన దేశంలో ప్రజాస్వామిక విధానాన్ని అమలు జరపడంలో ఏమాత్రం పొరపాట్లు జరిగినా మరొక విధమైన నియంతృత్వానికే దారితీస్తుందని ఇరుగు పొరుగు దేశాల్లోని సంఘటనలు హెచ్చరిస్తున్నవి. రాజీనామా ఇచ్చిన ప్రధాన మంత్రి మోహన్ షంషేర్ జంగు బహదూర్ రాణా చెప్పినట్లు రాజ్యాంగ పరిషత్తు ఏర్పడి, సూత్న రాజ్యాంగం తయారయ్యే వరకూ దేశంలోని అన్ని ప్రధాన పక్షాలతో అవసరం. నేపాల్ మహారాజు బి. పి. కొయిరాలాను ప్రధానిగా నియమించి, మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేయమని కోరవచ్చును. ఆ మంత్రివర్గ నిర్మాణంలో కాంగ్రెస్ ప్రతినిధులు ప్రదర్శించగల రాజనీతిజ్ఞతపైనే నేపాల్ భవిష్యత్తు, భారత నేపాల్ సంబంధాలు ఆధారపడి వుంటవి.

మౌంట్‌బాటన్ దౌత్యం .... (50)

అలెన్ కాంబెల్ జాన్సన్

సుప్రీమ్ కమాండును రద్దుచేసే సమస్య

గవర్నమెంటు భవనం, న్యూఢిల్లీ 10, డిశెంబరు, 1947, బుధవారం

అధికార ప్రసాదనానంతరం అచిన్‌లెక్ సుప్రీం కమాండును 1948 ఏప్రిల్ దాకా చేసేందుకు వీలులేదని నిశ్చయం జరిగినా, ఈసంవత్సరం నవంబరులోనే దానికి స్వస్తి చెప్పాలన్న నిశ్చయం చేసారు. ఈ విషయమై ఇటు ఇండియా, అటు పాకిస్థానం కొంతిగా తలపట్టుకు గూడా దిగాయి. అక్టోబరు నెలలో ఒక మూడు వారాలు ఆమూడు వారాలపాటు లేములండన్ లోనే వున్నాం, ఈసుప్రీం కమాండును గూర్చిన చర్చలు జరగడం, అందులో మేం సతిమతిమై పోవడం జరిగింది.

సుప్రీం కమాండును రద్దు చేయడమంటే, బ్రిటిష్ సైన్యాలు సర్వమైన బాధ్యతలను భుజులకొని ఇంటికి వళ్ళిపోవడం, ఇంకా ఎవరికన్నా ఇండియాలోగాని, పాకిస్థాన్‌లోగాని వుండాలని వుంటే, కొత్త కాంట్రాక్టులు వ్రాసుకోవలసింది. ఇక యిప్పుడు ఈ రద్దు మూలంగా ఉద్యోగాలు రద్దయిపోయినవారు ఆఫీసర్లుగాని, సైనికులుగాని, బ్రిటిషువారు నాల్గు వేలమందిదాకా వున్నారు. మరి వీరు ఇంకా యీ అధినివేశాల కొలువులో వుండదలచుకుంటే, ఏ పద్ధతుల మీద వుండాలి అనే విషయాన్ని గూర్చి సెప్టెంబరులోనే లండన్‌తో సంప్రదింపులు ప్రారంభమైనాయి.

అచిన్‌లెక్ అయితే ఈ సుప్రీం కమాండును డిశెంబరు 31 నాటికి మూసివేయడం మంచిదని, బ్రిటిషు వాలంటీర్లకు అక్టోబరు 1వ తేదీనాడు 3 నెలల నోటీసును ఇవ్వాలనూచించే వున్నారు. యీ నోటీసులు గూడా ఇచ్చారు. అంతే అయిన తర్వాత పటేల్ ఈ సుప్రీంకమాండును మూసివేయవలసిందని తిరిగి హడావిడిచేస్తూ వచ్చారు. ఇది డిల్లీలో వుండిపోవడంవల్ల భారతి సైన్యం అభివృద్ధికి ఆటంకంగా పరిగణిస్తున్నదిఅని, పాకిస్థాన్‌కు రక్షణవల యశేషంగా వుంటున్నది అని ఆయన ఎరోజు కారోజు మౌంట్‌బాటన్‌తో అంటూవచ్చారు. సుప్రీం కమాండుయొక్క నిష్పాక్షిక బుద్ధిని ఈవిధంగా శంకింపబడటం మౌంట్ బాటన్‌కు ఎంతో మాత్రం ఇష్టంలేదు. అందువల్ల ఇట్టి శంకలను ఆయన తీవ్రంగా ఖండిస్తూ వచ్చారు. అచిన్‌లెక్ చాలా నిజాయితీగల మనిషి అని మౌంట్‌బాటన్ గట్టిగా నమ్మి వుండటం కారణంగా ఆనిజాయితీని అనుమానాలపాలు జేసేందుకు వీలులేదంటూ వచ్చారు. అయితే ఇటి మాటలకు పనప్పుడు తెగ్గిళ్ళు ఘటం కాగు పటేల్ అంటే. తన కోర్కె ఏమిటో దాన్ని గాట్టిగానే పట్టుకుంటూ వచ్చారు.

పాకిస్థాన్ ప్రభుత్వంగూడా కుండబద్దలుకొట్టినట్లు ఇండియాకు యెంతమాత్రం తీసిపోలేదు గాని, ఆ బద్దలు కొట్టే పద్ధతి పూర్తిగా విరుద్ధంగావుంది. సుప్రీం కమాండరు కార్యాలయం ఇండియాలో వుంది. కాబట్టి, ఇండియా సైన్యం దానిని తీసివేయమనడమే కాకుండా, ఆ కమాండు నిర్ణయాలు తనకు అనుకూలంగా వుండేటట్లుగూడా చేసుకుంటున్నది. అని పాకిస్థాన్ వాదించడం ప్రారంభించింది. లాహోరులో అక్టోబరులో సమష్టి రక్షణసంఘం సమావేశమైనప్పుడు, నవంబరులో ఈ కమాండును రద్దుచేస్తే బాగుంటుందని అచిన్‌లెక్ సూచించినగా, లియాఖత్ ఆ ప్రతిపాదనను తీవ్రంగా ప్రతిఘటించాడు. ఇక ఈ ప్రతిఘటన సంగతి ఏమిటో తేల్చుకునే భారం మౌంట్‌బాటన్ గెత్తిన పడింది. లియాఖత్‌ను కలుసుకొని, అసలు సంగతి ఏమిటయ్యా అని నిలదీస్తే, ఈ కమాండు 'అంటూవుంటే సైన్యం తాలూకు భాండారం పంపిణీ త్వరిగా జరిగి, ఆ సామానులన్నీ కరాచీకి చేరుతుందన్న ఆపాటి ఒక ఆయనలో వున్నట్లు బయటపడింది. అయితే అచిన్‌లెక్‌కు సుప్రీం కమాండరుగా వున్న అధికారం అట్లాగైనా సైన్యానికి సంబంధించిన విభజనవరకే గాని, భాండారం పంచడం, పంపడం వరకు లేదు. ఆపంపే అధికారం, బాధ్యత అంతా ఇండియా ప్రభుత్వానిది. ఈ విషయాన్ని లియాఖతుకు చెప్పి ఒప్పించేందుకు మౌంట్‌బాటన్‌కు తలప్రాణం తోకకు వచ్చింది.

ఇంత చెప్పినా లియాఖత్ మనస్సు మార్చుకోలేదు. అందువల్ల ఈ రెండు ప్రభుత్వాల పరస్పర విరుద్ధ వైఖరులను లండన్‌కు పంపించారు. నవంబరు 7వ తేదీ నాడు లండన్‌నుంచి సమాధానం వచ్చింది. సుప్రీం కమాండరు కార్యాలయాన్ని నవంబరు 30వ తేదీ నాడు రద్దు చేయడానికి అంగీకరించడం తప్ప వారికి ఇంకోమార్గ కన్పించలేదు.

సమష్టి రక్షణ సంఘం ఎజెండాలోంచి ఈ అంశం తొలగింపబడినకారణంగా, ఆగస్టు 15 నాడు జరిగిన ఈ సంఘం సమావేశంకంటే నవంబరు 26 నాడు జరిగి ఈ సంఘం సమావేశం బాగా జరిగింది. ఇచ్చి పుచ్చుకోడాలు పరస్పర సహృద్భావం ఈసమావేశం ప్రతిపత్తులోను తొంగి చూచాయి. మూడు గంటలపాటు చర్చలు కొనసాగడమే కాక, పలభేదాలుసుఅంశాలు తేలడం, బట్వాడా అవడం గూడా జరిగిపోయింది. యీ అన్నింటిలోకి కొంచెం గడ్డుగా కన్పించిన అంశం ఈ సంఘం భవిష్యత్తును గురించిందే. సుప్రీం కమాండును రద్దు చేసిన అనంతరం ఈసంఘం పనిచేయాలా? అక్కరలేదా? అని ప్రశ్న వచ్చింది. వ్యవహారం ఇంతివరకు వచ్చిన తర్వాత తన మీదనుంచి ఈ సంఘానికి అధ్యక్షతి వహించే బాధ్యతను తొలగించవలసిందని మౌంట్‌బాటన్ కోరారు. పాకిస్థాన్‌లో నన్ను గూర్చి కొన్ని వదంతులు బయలు దేరినాయి. నేను ఇండియాకు అనుకూలం వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు గూడా విన్పిస్తున్నాయి. అందువల్ల నేను బాధ్యతను వదులుకోవడమే మంచిది అని ఆయన వాదించారు. కాని అటు పాకిస్థాన్ ప్రతినిధి ఇటు ఇండియా ప్రతినిధి పెట్టిన బలవంతానికి లొంగివచ్చి, ఎంత ఇష్టం లేకపోయినా, ఆ బాధ్యతను వహించక ఆయనకు తప్పిందికాదు. కాశ్మీర్ వ్యవహారం అంటూ ఒకటి అట్లా వుండగా, యెప్పుడు ఏమౌతుందో తెలియని స్థితిలో ఇట్టి సమాలోచనలను నడిపించడం, సైనిక విషయ వ్యవహారంలో ఇంతటి పాన్నిహిత్యాన్ని సంరక్షించుకుంటూ రావడం తేలికపని ఏమీ కాదు.

ఇన్నీ, అచిన్‌లెక్-వీరిద్దరిమీదపడ్డ భారాన్ని నిర్వహించడం నిజంగా వారిద్దరికీ హృదయ వేదనకు హేతువుగా పే పరిణమించింది. అవిభక్త భారతి సైన్యంతో వారికి వున్న సంబంధం అంతిటి సన్నిహితమైంది. అంతిగా హృదయానికి చేరువలో వున్నది. అయినా, యీ భావనలు అడ్డుపచ్చి విముక్త ధర్మంనుంచి తప్పుకు సంచలింపచేసే విధంగా వారు ప్రవర్తించి వుండలేదు. తమ అనుభవాన్ని అంతా వినియోగించి, తమ శక్తినంతా ధారపోసి, ఈ విభజనవల్ల నయ్యే చెడుగును సంకుచితం చేయడానికి వారిద్దరూ గూడా తీవ్రంగా కృషి చేసారు. యీ వ్యవహారం ఖడీచినంకి కౌలం అవసరమయిన ప్రతి క్షణంలోను మౌంట్‌బాటన్‌కు పండిన అనుభవంవల్ల వచ్చిన పండిత సైనికచేతం సలహాగా లభిస్తూ వచ్చింది.

రామపాదసాగర్ ప్రాజెక్టు సంకల్పం

గోపాలరెడ్డిగారికి రామమూర్తిగారి సమాధానం

మద్రాసు, నవంబరు 13: "ప్రజలు అన్నంకోసం అలమటించి పోతున్న పుడు నిరాలస్యంగా అధిక అన్నోత్పత్తికి కృష్ణా, గోదావరీనది జలాలను సంగతిపరచి సద్వినియోగానికి తెచ్చి ఆంధ్రావనికేగాక, ఆంధ్రేతర ప్రాంతానికి గూడా అన్నం పుట్ట చెయ్యాలనే సత్సంకల్పమే నన్ను రామపాదసాగర ప్రాజెక్టు నిర్మాణ యత్నానికి ప్రోద్బలపరచింది. అంతేగాని రాజకీయాలు నన్ను రామపాదసాగరం ప్రాజెక్టు నిర్మాణానికి పురికొల్పలేదు" అని కొంతి రామ్మూర్తిగారు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు చేసిన ఆరోపణకు సమాధానంగా ఆంధ్రపత్రిక ప్రతినిధికి తెల్పారు.

ఎస్, వి, రామమూర్తిగారి అభ్యర్థిత్వం

మద్రాసు, నవంబరు 14: ఆంధ్రదేశ నదీ ప్రాజెక్టులు, ఆంధ్రరాష్ట్ర నిర్మాణం, మద్రాసు ఆంధ్రులకు తిమిళులకు సంయుక్త రాజధానిగా చేయించడం ఈ మూడు తాము పశ్చిమ గోదావరి నుంచి పార్లమెంటుకు ప్రజా సోషలిస్టు అభ్యర్థిగా నిలవడానికి ప్రోత్సహించినవని కొంతి రామమూర్తిగారు ఆంధ్రపత్రిక ప్రతినిధికి తెలిపారు.

డా॥ మత్తయ్ ఎన్నిక దరఖాస్తు తోసివేత

ఎర్నాకులం, నవంబరు 13: తన ఎన్నికల నామినేషన్‌ను రిటర్నింగు ఆఫీసర్ నిరాకరించటం అక్రమమని డా. జాన్ మత్తయ్ పెట్టుకున్న దరఖాస్తును తిరువాన్కూర్ కొచ్చిన్ హైకోర్టు నేడు తోసివేసినది. అయితే సుప్రీంకోర్టుకు అపీలు చేసుకొనేందుకు అనుమతిమాత్రం ఇవ్వబడ్డది.

ఆంధ్ర రాష్ట్రం

ప్రకాశంగారి ప్రకటన

మద్రాసు, నవంబరు 14: "ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం సందర్భమున నా అభిప్రాయాలు అందరికీ తెలిసినవే. మధ్యవర్తిత్వానికి నేను వ్యతిరేకిని. నాయకుల నేవారు తమ గొంతుకలు కోసుకొని ప్రజలగొంతు కూడా కోసేవారు. అటు కర్నాటకులు, ఇటు అరవవారు ఎప్పటికప్పుడు కొత్తగ కొన్ని ప్రాంతాలను కలుపుకొనుటకు హక్కులు చూపిస్తూవున్నారు. ఈ పరిస్థితులలో ఏ మధ్యవర్తి తగాదాను పరిష్కరించలేడని" ఆంధ్ర కేసరి ప్రకాశంపంతులుగారు అన్నారు.

వివాదగ్రస్త ప్రాంతాలు గూర్చి పరిష్కరించుటకు పండిట్ నెహ్రూ తమంతట తాము మధ్యవర్తిని నియమించే ఎడల మీకు అంగీకారమా, ఆ విషయంలో మీ అభిప్రాయం తెలుపవలసిందిగా స్వామి సీతారాంగారు మీకేమైనా లేఖ వ్రాశారా అనగా వారి దగ్గరనుంచి నాకేమీ లేఖ రాలేదంటూ పైవిషయం చెప్పారు.

వ్యవసాయ సంస్కరణలు

సమితిలో అమెరికా ప్రతిపాదన

పారిస్, నవంబర్ 12: ప్రపంచంలో ఆహారోత్పత్తిని పెంచటానికీ, వ్యవసాయదార్ల పరిస్థితులను అభివృద్ధిపొందించటానికీ గాను భూమి సంస్కరణల కార్యక్రమాన్నొక దానిని అమెరికా, బ్రెజిల్ థాయ్‌లాండ్‌లు నేడు సమితికి ప్రతిపాదించినవి.

అందులో ఈ కింది చర్యలు ప్రతిపాదించబడుతున్నవని ఒక అమెరికన్ ప్రతినిధి వెల్లడించారు:

(1) కొలుదారీ హక్కులకూ, స్వామ్యానికీ భంగంరాదన్న హామీఇవ్వాలి (2) కమతాలాభివృద్ధిని గిట్టుబాటయే ప్రమాణానికి తీసుకునిరావాలి. (3) రైతులకు అప్పులుదొరికే ఏర్పాట్లు చేయాలి (4) యజమానికి ఇవ్వవలసిన భాగాన్ని న్యాయంగానిర్ణయించటం, న్యాయమైనపన్నులు విధించటం. (5) గ్రామీణ పరిశ్రమలను, భారీ పరిశ్రమలను విడిగా పరగణించటం (6) వ్యవసాయంలో యంత్రాలను విశేషంగా వాడటం, విద్యను అభివృద్ధి చేయటం.

'అభినవగలివర్'



దేశంలో 'వొడ్డవారు' లేరని డా॥ అంబేద్కర్‌గారు విచారం వెలిబుచ్చారు. —నేషనల్ హెరాల్డ్ సౌజన్యంతో

మద్రాసు విశ్వ విద్యాలయ బి. ఏ., బి. కాం. పరీక్షా ఫలితాలు

మద్రాసు, నవంబరు 14: ఇటీవల జరిగిన యీకింది యూనివర్సిటీ పరీక్షలలో యీ దిగువ నంబరు గలవారు ఉత్తీర్ణులయ్యారు.

బి. ఏ. డిగ్రీ

ఒకటవ భాగం ఇంగ్లీషు

రెండవ తరగతి: 1539 1781.

మూడవ తరగతి: 2 76 77 80 టు 83 85 88 92 93 96 98 101 2 5 8 11 13 15 18 22 24 టు 28 36 56 57 84 86 88 92 94 96 టు 99 204 5 7 17 టు19 40 42 టు 45 64 టు 66 68 టు 70 72 76 టు 81 83 84 86 89 93 94 300 1 4 7 9 11 టు 14 23 37 టు 41 44 టు 47 49 50 71 73 74 76 77 79 టు 86 89 90 92 టు 94 96 97 402 టు 6 27 29 33 34 37 46 48 49 66 69 టు 74 77 79 80 83 87 88 98 501 టు 3 5 8 26 30 31 32 33 36 39 47 టు 49 53 55 56 58 95 టు99 602 3 7 8 11 16 20 21 23 టు 25 27 29 30 32 41 46 టు 50 52 53 55 62 66 67 69 టు 74 91 టు 96 720 టు 23 25 టు 29 53 55 62 టు 68 70 టు 73 95 803 7 9 టు 11 14 16 40 టు 46 48 50 టు 52 54 56 59 61 టు 69 71 టు74 84 టు 86 900 1 4 టు 6 9 టు 16 36 41 టు 49 51 టు 55 57 టు 66 69 71 72 76 77 93 94 98 1022 39 44 48 53 55 56 57 64 టు 69 71 టు 79 81 టు 88 1111 16 టు 20 44 45 49 58 టు 59 64 66 69 71 87 టు 89 91 92 1217 19 20 23 36 41 టు 43 53 54 56 58 టు 61 63 67 68 70 1308 10 12 14 21 22 25 26 28 32 33 36 39 40 48 50 64 66 74 టు 76 78 టు 81 1400 10 టు 17 19 టు 26 61 62 63 65 టు 67 69 టు 76 78 టు 81 83 84 86 టు 94 96 టు 98 1500 టు 9 11 టు 16 40 48 49 51 97 98 1616 21 టు 26 43 టు 48 50 51 55 56 57 59 63 65 68 70 71 73 74 1759 66టు 69 72టు 76 82 84 85 87 90 92 94 టు 96 98 1800 1 4 7 13 15 17 20 23 27 29 31 39 45 50 51 58 59 63 64 68 69 79 85 89 92 94 96 1943 47 49 50 82 85 86 88 89 93 96 97.

రెండవభాగం-తెలుగు

రెండవతరగతి: 131 32 1781.

మూడవతరగతి: 2 27 30 74 76 77 79 టు 81 129 56 1597 1625 46 54 84 1779 80 1920 22 52 53 2001.

సంస్కృతం

రెండవ తరగతి 1195 1534.

మూడవ తరగతి 134 213 69 320 21 38 78 420 21 46 48 72 92 టు 94 502 687 727 90 91 888 1046 47 67 92 టు 94 1196 1260 1354 టు 57 59 టు 63 67 74 82 1411 61 62 1518 27 టు 29 31 టు 33 35 టు 37 58 99 1645 90 1925 26 28 29 31 టు 33 35 36 38 2003 4.

హిందీ

రెండవ తరగతి 1410 మాత్రం.

మూడవ తరగతి 43 377 416 17 788 918 1045 52 66 91 1258 1525 26 1687.

ఉర్దూ

రెండవ తరగతి 71 185.

మూడవ తరగతి 1643 మాత్రం.

ఫ్రెంచి

మూడవ తరగతి 214 322 728 1539 1647 1939.

లాటిన్

మూడవ తరగతి 136 మాత్రం.

సిరియక్

మొదటి తరగతి 1055 59 68.

మూడవ భాగం

(గ్రూపు (1 ఎ) లెక్కలు

మూడవ తరగతి 1367 1538.

(గ్రూపు (1 బి) లెక్కలు

రెండవ తరగతి 2 26 1539 93.

మూడవ తరగతి 11టు 13 15 16 18 25 150 228 31 32 324 28 32 506 694 97 707 886 92 94 984 1098 1104 88 95 98 1210 1385 92 95 99 1557 టు 59 64 72.

(గ్రూపు (1 సి) లెక్కలు

రెండవ తరగతి 988 1400.

మూడవ తరగతి 518 20 1402.

(గ్రూపు (2) లెక్కలు మెయిన్

మూడవ తరగతి 336 1229

(గ్రూపు (2) ఫిజిక్స్ మెయిన్

ఎవరూ ఉత్తీర్ణులు కాలేదు.

(గ్రూపు (2) కెమిస్ట్రీ మెయిన్

రిజిస్టరయిన ఒక్క అభ్యర్థి పరీక్షకు రాలేదు.

(గ్రూపు (2) బాటనీ మెయిన్

రెండవ తరగతి 1239 43 50 52.

మూడవతరగతి 424 1237 40 44 46 47 49 51.

(గ్రూపు (2) జాలజీ మెయిన్

రెండవ తరగతి 1947 మాత్రం.

మూడవతరగతి 425 26 1617 1948

(గ్రూపు (3 ఎ.) ఫిలాసఫీ

మూడవ తరగతి 1619 20.

(గ్రూపు (3. సి.) సైకాలజీ

మొదటి తరగతి 522 మాత్రం.

రెండవతరగతి 1621 మాత్రం.

మూడవ తరగతి 1622 మాత్రం.

(గ్రూపు (4 ఎ.) హిస్టరీ ఎకనమిక్స్

మూడవ తరగతి 28 29 152 238 523 718 902 1629 30 31 32 34 36 40 1950 54 టు 56.

(గ్రూపు (4 బి.) ఎకనమిక్స్ హిస్టరీ

రెండవ తరగతి 906 1136 1410.

మూడవ తరగతి 37 45 47 49 55 56 60 67 69 157 58 69 71 76 77 80 82 247 50 51 55 టు 58 61 337 39 46 50 51 56 57 59 61 63 65 67 టు 69 431 47 49 53 టు 55 58 59 61 టు 65 532 33 41 42 47 56 61 టు 63 65 67 68 70 71 73 74 77 టు 80 82 85 టు 89 720 టు 22 25 టు 27 29 టు 34 37 టు 45 801 7 11 13 టు 17 20 23 25 27 29 33 37 908 11 14 16 టు 21 23 26 28 29 33 95 96 98 1001 2 4 7 8 11 టు 13 15 16 18 55 57 టు 62 1137 39 1253 61 64 68 75 77 టు 83 86 88 89 91 92 96 టు 98 1301 1419 21 24 26 33 38 40 టు 43 45 48 50 51 57 59 1645 49 52 57 58 65 68 టు 70 74 76 టు 78 80 81 86 87 89 91 92 95 టు 99 1701 3 5 8 10 12 14 16 18 19 22 24 టు 26 34 35 40 42 టు 45 48 49 టు 51 53 54 1959 61 62 65 67 68 70 72.

(గ్రూపు (5) ఇంగ్లీషు కాని ఇతర భాషలు

రెండవ తరగతి: 72 1978.

మూడవ తరగతి: 71 468 592 937 టు 39 1019 20.

(గ్రూపు (8 బి) జాగ్రఫీ ఎకనమిక్స్

మూడవ తరగతి: 263 1761టు65.

బి. ఏ. (ఆనర్సు) ప్రిలిమినరీ

1 2 4 5 6 8 15 16 19 22 28 టు 31 33 టు 35 38 టు 42 47 54 55 60 టు 62 70 74 75 77 టు 79 81 టు 83 85 టు 88 90 టు 94 97 100 టు 2 4 5 9 10 13 15 టు 17 19 టు 25 27 28 30 31 33 35 36 38 39 42 టు 46 49 51 52 53.

బి. కాం. డిగ్రీ

ఒకటవభాగం ఇంగ్లీషు

35 35-ఎ 36 38 టు 40 42 టు 46 48 టు 50 52 టు 57 60 83 టు 85 89 టు 92 95 96 148 టు 51 54 టు 67 69 టు 75 77 టు 84 86-ఎ 87 88 90 96 224 26 28 30 31 33 35 37 38 41 61 63 65 69 71 74 75 304 6 8 9 50 టు 54 56 57 96 టు 404 7 టు 9 11 టు 14 20-ఎ 573టు 75 87 89 91 93 టు 600 3 9 11 12 14 టు 17 19 21 టు 29 32 33 35 37 41 43 45 టు 47 52.

రెండవ భాగం

4 5 7 టు 12 61 63 64 97 టు 100 6 టు 9 48 91 టు 93 95 99 201 4 5 43 44 46 77 78 313 19 20 50 59 60 60-ఎ 61 63 టు 66 68 95 418 19 23 25 27 28 30 31 37 41 45 47 టు 49 571 72 74 656 టు 63 67.

మూడవ భాగం

4 10 16 17 23 70 71 73 టు 76 78 101 3 10 12 13 15 19 21 22 30 35 36 41 44 46 47 202 2-A 3 టు 11 13 టు 15 21 టు 23 48 53 54 56 58 74 78 టు 80 83 85 91 97 99 326 టు 29 32 35 37 38 40 41 43 44 46 టు 48 65 68 టు 70 76 81 84 86 88 90 94 420 25 27 36 37 42 47 టు 54 58 59 61 టు 63 66 76 78 82 85 86 88 89 93 503 5 8 10 19 23 24 29 31 32 39 42 టు 44 49 టు 52 54 55 57 59 60 62 64 65 69.

మూడవ తరగతి (రాంక్ రానివారు) 114 25 301 85 492.

బి. ఎస్. సి. డిగ్రీ

ఒకటవ భాగం

9 టు 12 15 టు 20 23 24 26 27 29 30 32 34 టు 37 39 టు 51 53 టు 57 59 టు 61 64 66 67 69 టు 72 74 76 టు 84 86 టు 89 92 93 96 97 100 టు 5 7 9 11 టు 19 21 23 24 26 టు 29 31 టు 33 35 టు 40 42 45 టు 52 54 టు 58 61 టు 74 76 టు 78 84 86 87 90 టు 93 95 టు 200 2 టు 4 6 8 9 12 15 16 18 22 టు 24 26 టు 33 35 37 38 41 42 44 టు 46 49 టు 52 57 60 టు 62 64 67 69 70 71 టు 73 76 టు 79 82టు 87 96 98 టు 303 6 టు 8 11 12 14 15 17 టు 20 22 24 31 37 38 40 టు 42 44 48 టు 50 52 58 57 టు 60 63 67 టు 70 74 టు 76 80 82 టు 85 88 92 93 95 402 టు 5 7 9 10 14 టు 21 23 టు 29 31 టు 36 38 టు 44 49 టు 51 66 514 24 28 30 32 98 600 2 13.

2వ భాగం లెక్కలు మెయిన్

రెండవ తరగతి 625 47 1076.

మూడవ తరగతి 452 58 62 516 39 45 46 620 21 23 24 27 28 30 32 35 36 38 42 43 46 49.

స్టాటిస్టిక్స్ మెయిన్

రెండవ తరగతి: 1072 74.

మూడవ తరగతి: 1073 మాత్రం.

ఫిజిక్స్ మెయిన్

మొదటి తరగతి: 797 మాత్రం.

రెండవ తరగతి: 478 79 551 66 602 75 80 91 95 703 8 11 18 26 39 55 57 85 98 1079 80.

మూడవ తరగతి: 469 72 75 519 30 57 70 72 77 78 605 62 64 టు 66 68 70 72 74 77 టు 79 97 99 700 4 6 10 22 59 63 68 70 71 74 77 78 87 803 5 14 20 25 1078 82.

కెమిస్ట్రీ మెయిన్

మొదటి తరగతి: 527 33 79 83 830 58 900 3 33 54 1096.

రెండవ తరగతి: 483 89 522 26 84 88 89 91 93 834 39 41 43 58 67 73 75 85 టు 87 94 95 97 909 11 14 17 18 22 25 27 31 32 34 36 46 49 57 67 74 75 80 88.

మూడవ తరగతి: 486 523 86 90 94 607 831 టు 33 36 37 51 59 65 66 80 88 92 921 23 39 44 48 56 62 64 82 83 89 1088 92 1101.

కొరియా పశ్చిమ రంగంలో తీవ్రయుద్ధం

తటస్థ ప్రాంతపు నిర్మాణానికి కమ్యూనిస్టుల కొత్త ప్రతిపాదన

టోకియో, నవంబర్ 14: కొరియా యుద్ధ విరమణ ఉపసంఘం ఈరోజున పాన్‌ముంజాంలో దీర్ఘసమావేశం జరిపినది. యుద్ధవిరమణ సరిహద్దుపై నేడు కూడా అంగీకారం కుదరలేదని సమితి

నేడు మీరు మెక్లీన్స్ వల్ల తోముకున్నారా?

"కొన్ని సంవత్సరాలుగా నేను మీ మెక్లీన్స్ టూత్ పేస్టును వాడుతున్నాను. అద్భుతమైన నా దంత శోభను ఎల్లరు మెచ్చి ప్రశంసిస్తున్నారు."

మీ ముంపందలం ఆరోగ్యవంత పూరితమైన చిరునవ్వుతో వికసించ జాలిరై మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్ పేస్టును వాడండి. మెక్లీన్స్ మీ ఇనుప్పలను కాపాడి, శ్వాసను పరిమళ భరితమొనర్చి, పళ్లను ముత్యాలవలె మెరిసేటట్లుచేస్తుంది — ఇది వీటినన్నిటిని ఏక కాలంలో సమకూర్చుతుంది.

మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్ పేస్టు ఒక ప్రత్యేకమైన మాత్రాన్ని అనుసరించి తయారు చేయబడినది. ఇది మిక్కిలి పరిశుద్ధమైనదని హామీ కలదు. అందుకే ప్రపంచమంతటా ప్రజలు రోజుకు రెండుసార్లు — నిత్యం మెక్లీన్సు వినియోగిస్తారు.

నేడే మెక్లీన్సును కొనండి!



వ్యాపార వివరణకు వీరికి వ్రాయండి: — జె. ఫుల్. మోరిసన్, సన్ అండ్ జోన్స్ (ఇండియా) లిమిటెడ్ మహాలక్ష్మి ఆలయమునకు ఎదురుగా, వార్డెన్ రోడ్, బొంబాయి 26.

ఒక స్త్రీ హృదయస్పందనముతో వెండి తెర కెక్కింపబడిన ఒక కళాకారుని జీవిత గాథ.
ఎం. & టి. ఫిల్మ్సు వారి

నా దాన్

నటించినది: మధుబాల, దేవ్ ఆనంద్

విడుదల 16-11-51 అశోక్ — మద్రాసు రోజూ 3 ఆటలు
త్వరలో: విజయవాడ, సాగర్ — బెంగుళూరు
విశాఖపట్నం, కాకినాడ. చింతామణి — మధురై.
రాజ్ (శ్రీ) విడుదల.

(ఇంగ్లండులో తయారీ)
VERIKOLD బాటిల్ కూలర్సు



4, 6, 8, 10, 12 హోల్ సైజులలోను సాదాగాను, కాంబినేషన్ సైజులలోను, కోబ్లాండ్ యూనిట్లలో లేక కొయ్యతో గాని విట్రోలైట్ పానెల్సుతో గాని తయారు చేయబడినవి దొరకును.

REFRIGERATORS & HOME APPLIANCES LTD.,
Refrigeration Engineers & Water System Specialists,
1/27 GENERAL PATTERS ROAD, MADRAS 2.
HAZ-20.

ఉషా పంకాలు



* నాణ్యమైనవి
* బాగా పనిచేయునవి
* మన్నికగలవి.

జే ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్.
183-ఏ. ప్రిన్సు అన్వార్ షా రోడ్డు.
కలకత్తా.

ఏజంట్లు: అలయిడ్ ఇంటర్ప్రైజెస్ డిస్ట్రిబ్యూటర్స్ లిమిటెడ్ 120 ఆర్మీనియన్ స్ట్రీట్, మద్రాసు.

బ్యాంక్ ఆఫ్ బరోడా, లిమిటెడ్.
(స్థాపితము: 1908)

అనుమతిపొందిన మూలధనం	....	రు. 2,40,00,000
వారీసేరు రిజర్వుతో మూలధనం	....	రు. 2,00,00,000
చెల్లింపబడిన మూలధనం	....	రు. 1,00,00,000
రిజర్వు నిధులు	....	రు. 1,21,00,000

హెడ్ ఆఫీసు: బరోడా
మద్రాసు బ్రాంచి: 3, వెల్లింగ్టన్ వీధి, టెలి ఫోన్: 2675.
కోయంబత్తూరు బ్రాంచి: 55, పెద్దబజారు వీధి, ఫోన్ 280.
హైదరాబాద్ (దక్కన్)

భారతదేశమున అన్ని కేంద్రములలో బ్రాంచీలు, ఏజెన్సీలు ఉన్నవి.
అన్నిరకముల రేడియు-విదేశీయ బ్యాంకింగు వ్యాపారం చేయబడును. అంగీకరింపబడిన కాలాపరిమితులకు సర్దింగ్, డాలర్ క్రెడిట్లు మంజూరు చేయబడును. విదేశములకు వ్యాపారము చేయు వారికు ఇండోర్, సౌ ప్రదేశములపైన ప్రత్యేక ఇతర వ్యాపారములకు సౌకర్యములు ఈ బ్యాంకువారు ఏర్పాటు చేయుచున్నారు.

కల్లూరి గోపాలరావు, మద్రాసు బ్రాంచి మేనేజరు
డబ్ల్యు. డి. గ్రౌండ్ వాటర్, జనరల్ మేనేజరు.

కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టు

కోస్తా ఆంధ్రులకు అనంతశయనం అయ్యంగారి విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, నవంబరు 12: కృష్ణా పెన్నార్ ప్రాజెక్టువల్ల రాయలసీమ వారికి అనేకులకు త్రాగునీరు లభిస్తుందని, దీని నిర్మాణాన్ని వద్దనే బడులు కోస్తావారుపులి చింతలతోపాటు కృష్ణా పెన్నారు కోసంకూడా కృషి చేసితమ సువృద్ధాభావాన్ని మాపుకో వాలని శ్రీ యం. అనంతశయనం అయ్యంగార్ నిన్న గాంధీజీ హైస్కూలులో ప్రసంగిస్తూ అన్నారు. రాయలసీమ వారికి పులిచింతల వల్ల విముఖత లేదని శ్రీ అనంతశయనం పలుడించారు. రాయలసీమలో అనేకచోట్ల ప్రజలు ఎలా నీటి కోసం బాధ పడుతున్నారో వివరిస్తూ, కృష్ణా పెన్నార్ వస్తే చాలా బాధలు తొలగి పోతాయన్నారు.

శ్రీ అయ్యంగార్, కాంగ్రెసు చరిత్రను వేటిదాకా వివరిస్తూ—సమర్థులైన బ్రిటిష్ అధికార్లు వెళ్లిపోవటంతో మిగిలిన కొద్దిమంది భారతీయ అధికార్లపై ప్రభుత్వాన్ని నడిపాల్సిన వచ్చిందని—దీనికితోడు వానదేవుని దయ పంటలు కూడా చేతికి రాకుండా పోతున్నాయని అన్నారు. ఏకో విధ ఆహార దినుసులు చేసుకుంటూ, మైనంతి వరకు ప్రతివారికి కాంగ్రెసు ప్రభుత్వం ఆహారాన్ని అంద జేస్తున్నదన్నారు.

శ్రీ ఇబటూరి కోటీశ్వరరావు అధ్యక్షత వహించారు.

ప్రొద్దుటూరు ఫిర్కా

హరిజనుల దుస్థితి

ప్రొద్దుటూరు, నవంబరు 6: ఈ ఫిర్కా అభివృద్ధి సంఘ సమావేశము బాపాడు గ్రామంలో యీ 3వ తేదీ సాయంకాలం కడపజిల్లా కలెక్టరు శ్రీ సి. వివేకానంద మూర్తిగారి అధ్యక్షతను జరిగింది. ఈ ఫిర్కా అభివృద్ధికి మండలాలు చేయుల ప్రణాళికలు సక్రమంగా అమలు జరుగకానికి, పనులు కంట్రాక్టర్లకు నియమించుట, యీ గ్రామానికి సంబంధించిన పనులు ఆ గ్రామవాసులకే అప్పగించి యెడల పనులు చురుకుగా, సక్రమంగా నెరవేరగలవు. మంజూరైన డబ్బు సక్రమంగా కర్చు పెడ్తున్నారో, అక్రమంగా కర్చు అవుతోందో బాగ్యవతిగా చూసుకోవాలి" అని కలెక్టరు గారు సలహా యిచ్చారు.

హరిజనులు చాలామంది అప్పులపాలై, అప్పులిచ్చిన వారికిందట బానిసలై కుటుంబ పోషణ దుర్భరమై, అనేక కష్టములకు గురియవడం మూలంగా, వారి కష్టసుఖాలు విచారించి, బాధల నివారణకు [illegible] రావులనుని రెడ్డి, ఆర్. జి. నారాయణ రాజు (రూరల్ వెల్ఫేరు ఆఫీసరు) రెవరెండు జాన్, ఫాదరు ఎలిక్సిసు గార్లు గల ఒక ఉపసంఘాన్ని కడచిన సమావేశంలో నియమించారు. యీ ఉపసంఘం గోపవరం, చిన్నగురువలూరు, చిన్నశెట్టిపల్లె, మొదలగు గ్రామాలలోని హరిజనుల మంచిచెడ్డలు విచారించి, యీక్రింది శిఫార్సులు చేశారు.

హరిజనులలో గల వివిధ గృహపరిశ్రమలలో నిపుణులను, ఇతర బీద తరగతుల పారిశ్రామికులను, ఒక కూటమిగా చేర్చి వారందరికి గృహనిర్మాణమునకు ప్రభుత్వముసహాయపడి వేర్వేరు వృత్తులు కల్పించి, తద్వారా జీవించుటకు సహాయపడుట.

ప్రస్తుతం ఆస్తి బొత్తిగాలేక అప్పులపాలై, బానిసలై నిత్య జీవితమునకు అలమటించు కుటుంబాలకు సహాయం చేయడానికి కేంద్ర ప్రభుత్వం మంజూరుచేసిన హరిజన నిధినుంచి 40 వేల రూపాయలు యిప్పించుట.

హరిజనుల లందరకు ఫిర్కా అభివృద్ధి కేంద్రములో 100 ఎకరముల భూమిలో ఒక కాలనీ నిర్మించుట.

ప్రస్తుతము వారికున్న అప్పులను కేవలం కోర్టుల ద్వారాగాక, ప్రభుత్వము వారిచే నియమింపబడిన పెద్దమనుష్యుల కమిటీలద్వారా వారికి అనుకూలముగా పరిష్కారము చేయుటకు తగిన ఏర్పాట్లు చేయుట.

యీ కేంద్రంలో యింతవరకూ కొనసాగిన పని, ముందు నెల కార్యక్రమాన్ని గ్రామాభ్యుదయాధికారి శ్రీ ఆర్. జి. నారాయణ రాజుగారు వివరించారు.

ఈ సమావేశానికి జిల్లా అధికారులంతా హాజరైనారు.

వర్షంకోసం రైతుల ఆక్రందన

ధాన్యంలేక ప్రజల అలమటింపు

ప్రొద్దుటూరు, నవంబరు 6: వర్షం! వర్షం! అని రైతులలోకం కలవరించి, పరితపిస్తోంది. పంటలు ఎండిపోతున్నవి. కాలువలలో నీటిమట్టం తగ్గడంచేత పొలాలకి పెట్టుకోడానికి వంతుల ద్వారా రైతులకు నీరు అందజేస్తున్నారు. భవిష్యత్తు అంధకారంగాయుంది.

ఈలోగా ప్రజాసామాన్య జీవితం దుర్భరమైపోయింది. అంగుబాటులో లేని కర్చులు, గింజలు దొరకటంలేదు. బక్కొక్కనాడు పస్తు ఉండవలసి వస్తోంది. దొరపానిపల్లె గ్రామంలో ఆహారధాన్యాల ధర హెచ్చుగా ఉందని, కూలిజనం తాము సంపాదించుకొన్న డబ్బుకు సరిపడ్డ ఆహార పదార్థాలు కొనుక్కొని చాలినంతితిని, మిగతా పూటలు పస్తుంటున్నారని అభిమానంవదలి కొంతమంది భిక్షాటనం చేసుకొంటున్నారని కొంతమంది ఆకలిబాధలకు గురిఅవుతున్నారని

1952వ బడ్జెట్ ప్రతిపాదన

గోపాలాగారి వివరణ

మదరాసు, నవంబరు 13: ఆర్థిక మంత్రి శ్రీ సి. రాజగోపాలాచారి గారు నేడు విధాన సభలో 1952-53 సంవత్సరం [illegible] బడ్జెటును తెలుగు రూపంలో ప్రవేశపెట్టి, ఆ బడ్జెట్ మార్పులో చేసిన ప్రతిపాదనలు ప్రతిపాదించేటప్పుడు అన్నారు. [illegible] లక్షలను అంచనాలను వివరిస్తూ [illegible] ఉండే ఉపాధ్యాయులు [illegible] వుంటుంది. దీనిమీద లెవీ [illegible] వుండదు. కాని మూడు [illegible] ఇరిగేషన్ ఖర్చు మొత్తమునకు [illegible] యూరు చేసి అసెంబ్లీ ఆమోదం [illegible] జరుగుతుంది.

[illegible] లో పార్టు 2 స్కీములు [illegible] కొత్త మంత్రివర్గం వచ్చి [illegible] వచ్చినట్లు మార్పు చేయవలసి లేదా కొత్త బడ్జెటు నే ప్రతిపాదనవచ్చిన కూడా మంత్రిగారన్నారు.

ఫాక్టరీలు కార్ఖానాలు

స్థానిక సంస్థలకు ప్రభుత్వ వుత్తర్వు

మదరాసు, నవంబరు 18: ప్రజారోగ్యం దృష్ట్యా ఎక్కడ పడితే అక్కడ ఫాక్టరీలు, కార్ఖానాలను స్థాపించే పద్ధతిని తీసివేయాలని ప్రభుత్వము స్థానిక సంస్థలకు వుత్తర్వు జారీ చేశారు. జిల్లాబోర్డులు, మునిసిపలు కమిషనర్లు ఆరోగ్యశాఖ ఉద్యోగుల సలహాలను పాటించవలసిందని కూడా వుత్తర్వులో సూచించారు.

ఒరిస్సా కాంగ్రెసు

అభ్యర్థుల జాబితా

కటక్, నవంబరు 12: ఒరిస్సా శాసనసభలోని 140 స్థానాల్లోనూ 139 స్థానాలకున్నూ, ప్రజాప్రతినిధి సభలోని 20 స్థానాలకున్నూ, యీ 10 వ తేదీ కల్లా కాంగ్రెసువారు నామినేషను దాఖలు చేయడంతో, యీ రాష్ట్రంలో కాంగ్రెసు అభ్యర్థుల జాబితా పూర్తి అయినట్లేనని చెప్పవచ్చు.

ఈ జాబితాను పరిశీలించే సందర్భంలో కేంద్ర పార్లమెంటరీబోర్డు, ఆ పిమ్మట కేంద్ర పార్లమెంటరీబోర్డు అనుమతిపై రాష్ట్ర ఎన్నికలసంఘము, అనేక మార్పులు చేశాయి. ఆ మార్పుల్లో ముఖ్యమైనవి: రాష్ట్ర శాసనసభ స్థానానికిబదులు, గంజాం జిల్లాలోని సుమ్మార్లు ప్రజాప్రతినిధి సభ స్థానాన్ని విశ్వనాథదాసుకివ్వడం. ఇలా చేయడంవల్ల రాష్ట్ర శాసనసభ కాంగ్రెసుపార్టీ నాయకత్వం [illegible] విశ్వనాథదాసుకి బహుశ: రాగలిగా పోటీ తప్పింపబడింది. 1946 ఎన్నికల్లోలో విశ్వనాథదాస్ శాసనసభ కాంగ్రెసు పార్టీ నాయకుడు కాలేకపోయాడు. కారణం పర్లాకిమిడి మంత్రివర్గం [illegible] ఒక ఎన్నికల్లకేసులో, విశ్వనాథదాసుకు ఓటర్ గానూ తీర్పివ్వబడింది. శాసనసభలోని మూడుస్థానాలను, ప్రతిపక్ష నాయకునికి ఉపనాయకునికి, ఖిల్లికోట రాజుకు పోటీలేకుండా వదిలి పెద్దామని ప్రజేశ్ కాంగ్రెసుకమిటీ లోగడ నిర్ణయించింది. కాని కేంద్ర పార్లమెంటరీ బోర్డు యీ నిర్ణయాన్ని తారుమారు చేసి మూడుస్థానాలకు కాంగ్రెసు అభ్యర్థులను నిర్ణయించింది. దాసపల్లా రాజబహదూర్‌ను, రాణ్పూర్ రాజమాతను దాసపల్లా, రాణ్పూరు నియోజకవర్గాలకు పర్లాకిమిడి రాజును బరంపురం నియోజకవర్గం నుంచి ప్రజాపక్షకు కాంగ్రెసు అభ్యర్థులుగా నిర్ణయించారు. ఎన్నికల కార్యక్రమం తయారు చేయుటకు ప్రజేశ్ కాంగ్రెసు యెన్నికల కమిటీ సమావేశంలో పార్లమెంటులకు, తన నామినేషన్ దాఖలుచేసేందుకు హరేకృష్ణ మెహతాబ్ నవంబర్ 1-వ ఇక్కడకువచ్చారు. యీ 17-వ తేదీ వరకు ఇక్కడ ఉండాలని అనుకొంటున్నారు. కాని ఈ లోగా పండిట్ నెహ్రూ వద్దనుంచి పిలుపు రావడము చేత యీ పుదయం ప్రత్యేక విమానంలో ఆయన ఢిల్లీ వెళ్ళారు.

నగిరివద్ద బస్సు ప్రమాదం

ఆరుగురికి తీవ్రమైన గాయాలు

నగిరి, నవంబరు 13: చిత్తూరు నుంచి యిక్కడకు వస్తున్న బస్సు నిన్న సాయంకాలం 5 గంటలకు అరవాసి పట్టెడ గ్రామ సమీపంలో బోల్తా కొట్టింది. [illegible] గురు ప్రయాణీకులు తీవ్రంగా గాయపడ్డారు. మరి వలుగురికి కొద్ది గాయాలు అయినవి. గాయపడిన వారిలో ఒకకానిస్టేబుల్ వున్నాడు. వీరందరినీ చికిత్సకు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువెళ్ళారు. బస్సు డ్రైవరు పరారీయినాడు.

స్వ. వి.)

అందువల్ల ఒక [illegible] కేంద్రాన్ని యేర్పాటుచేయమని [illegible] కలెక్టరుగారికి ఆ గ్రామ [illegible] వారు ఒక అర్జీ పంపించారు. [illegible] గ్రామాలలోకూడ సామాన్య [illegible] యున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం ఆహారధాన్యాలను సత్వరమే చౌకడిపోల ద్వారా ప్రజానీకానికి గ్రామాలలో [illegible] అవసరం.

హైద్రాబాద్ కాంగ్రెసు

అభ్యర్థులు

నియోజకవర్గాల మార్పుకై ఇద్దరి అభ్యర్థన

హైదరాబాదు, నవంబరు 13: తమకిచ్చిన నియోజకవర్గం తిమ్మకంతి మాత్రమూ అనుకూలమైంది కాదనీ, నగరి నియోజకవర్గం తమకిస్తే పనిచేయడంలో తమ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకొంటామనీ హైదరాబాదు మేయరు మాడపాటి హనుమంతరావుగారు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులకు తెలియజేశారు. తమ నియోజకవర్గాన్ని సుల్తాన్‌బాదుకు మార్చి చవలసిందిగా శ్రీమతి రంగమ్మ, ఓబుల రెడ్డిగారు కూడ ప్రదేశ్ కాంగ్రెసును కోరారు. ఆయా అభ్యర్థులు పరస్పరం సమ్మతిస్తే నేగాని యిప్పట్లో వారి నియోజకవర్గాలను మార్చడానికి వీలుండదని కాంగ్రెసు వర్గాల వారంటున్నారు.

హైద్రాబాద్ అసెంబ్లీకి

సోషలిస్టు అభ్యర్థులు

హైద్రాబాదు, నవంబరు 13: సంస్థాన శాసనసభకు ఈక్రింది వారిని తమ అభ్యర్థులుగా సోషలిస్టు పార్టీవారు నిర్ణయించారు.

వరంగల్లు జిల్లా: వరంగల్లు యం. నరసింహారావు. ఖమ్మం - యం. రామకృష్ణరావు. యల్లందు - కె. సోమయాజులు, (రి) పూకొనాగమయ్య, వరదన్నపేట - పి. నరసింగరావు. హనస్పర్తి - టి. గోపాలరావు, ములుగు - వై. సూర్యనారాయణరావు.

అదిలాబాదుజిల్లా-నిర్మల్-యస్. బుచ్చయ్య, నిర్మల్ - గంగారెడ్డి. (రి) ఆజంజాహీ ఫాబాదు - మారుతీరావు జోషి, (రి) ఆవా మెంగుపటేల్, అదిలాబాద్ - బాలకృష్ణదేశ పాండే, కిన్వట్ - లక్ష్మణరావు సూర్య; లక్సెట్టిపేట - విశ్వనాథ సూరి, లేదా జి. బాబూరావు; (రి) రాజులు.

కరీంనగరు జిల్లా: మెట్పల్లి - జి. నారాయణరావు, కరీంనగరు - కె. వి. నరసింగరావు, మంథెని - జి. శ్రీరాములు, పర్కాల్ - పి. ధర్మారెడ్డి, యల్లందల్ - యస్. వెంకటరామారావు, ముస్తులాపురం - వి. రాజేశ్వరరావు, పెద్దపల్లి - వి. శంకరయ్య, కూనారం - జె. మల్లారెడ్డి, హుజూరాబాద్ - ఎ. కిషన్‌రెడ్డి, (రి) జె. వెంకటేశం, జగత్యాల్ - యల్. సత్యనారాయణరావు, (రి) కె. ఆర్. అబ్బయ్య, సుల్తానాబాదు జె. ఆర్. గోపాలరావు, సిర్సిల్ల - కమలాకరరావు.

నిజామాబాదుజిల్లా:-నిజామాబాదు-బి. ఆర్. గంగారెడ్డి. కామారెడ్డి- కె. శేషాచారి, దీచపల్లి - శ్రీనివాసరావు, బల్కొండ- అనంతిరెడ్డి, ఆర్మూరు-జి. రాజారాం, బోధన్ వై. యస్. రావు.

మెదక్ జిల్లా:-రామాయంపేట-యం జగన్నాథరెడ్డి, మెదక్-జి. లక్ష్మీకాంత్, నర్సాపూరు. డాక్టర్ భగవాన్దాస్, ఆందోల్ - బస్వయ్యయ్య, (రి) పిచ్చయ్య వికారాబాదు- రామురావు.

మహబూబ్ నగర్ జిల్లా యం. రామరెడ్డి, మహబూబ్‌నగర్ షాద్ నగర్ శ్రీనివాసరావు పాటిల్, నాగర్ కర్నూలు-ఆర్. కోటీశ్వరరావు, మక్తాల్ ఆట్మకూరు- నారాయణాచారి జోషీ, పర్గీ-రామప్రసాద్.

నల్గొండ జిల్లా:-దామన్నపేట-మండి జగన్నాథం, భువనగిరి- బి. సత్యనారాయణరెడ్డి.

హైదరాబాదుజిల్లా:- మేడ్చల్-పి. మాధవరావు, [illegible] బహీంపట్నం-బి. యస్. యస్. రెడ్డి, షాబాదు-(కేలేదు)

నాందేడ్ జిల్లా:- హదాం-గోవిందరావు పోటేకర్, బిల్లోలీ - గోవిందరావు భోసకర్, కిన్వట్ - బాబూరుగ్గాసింగ్, (రి) హనుమంతరావు హట్కార్, కంధార్ - బి. యస్. పడ్వాల్కర్, (రి) మోహన్ బి. కంబ్లే.

పర్భనీజిల్లా:- నంగాఖేడ్- నిరంజన ప్రసాద్. బస్మత్-రాజారాం, పర్భనీ-యోగేశ్వర దయాళ్, సత్రిశంకరరావు మన్వత్కర్, హింగోలీ-చంద్రకాంత పాటిల్, (రి) జి. అమృతసాల్వే.

బీదరుగాబాదుజిల్లా:- కన్నడ్-కాకా దేశముఖ్, ఖుల్దాబాద్-పయ్యాద్ మహమద్ యాకూబ్, సిల్లోడ్-భిక్కాజీ చౌదరి, జాల్నా-భాస్కర్ రావు పాలక్, అంబాడ్-రామచందర్ హుంబేకర్, పైఠాన్ గంగాపూరు - బాజీరావు పాటిల్, బోఖార్డన్ - ఏకనాథ నరసయ్య, బైజాపూర్-పండరినాథ పాటిల్.

ఉస్మానాబాదుజిల్లా:- కల్లంభగవాన్దాస్ లోధా, లాటూరు - జగన్నాథ కడతినే, ఔసా- శేషరావు ఖుర్గాలి, ఉస్మానాబాదు-దత్తాత్రేయ గణేష్.

ఖీడ్ జిల్లా:- పటోడా - భగవంతి యశ్వంతిపాండు, ఆష్టి - జగన్నాథ మహేంద్రపాటిల్.

గుల్బర్గాజిల్లా:- ఆలంద్ - హనుమంతరావు పాటిల్, చిత్తాపూరు-బి. రాఘవేంద్రరావు, తాండూరు సేదం-సిద్ధరామప్ప, కొడంగల్ - కె. నారాయణస్వామి, సాహాపూరు-భీమసేనరావు కొనహిలి - గుల్బర్గా - సదాశివప్ప, కమలాపూరు-యస్. బి. బండన్, అఫ్జల్పూరు-అమృతరావు యస్. పటేల్.

బీదర్ జిల్లా: హమ్నాబాద్-ఆర్. బి. బిడప్, అహ్మద్పూర్-భగవాన్దాస్ బహేటి, నిలంగా-రామారావు హల్లేర్కర్, భాల్కి-శంకరప్ప బి. ప్రభు, నసీరాబాద్-బి. ఆర్. షేల్కార్, బీదర్-వీరశెట్టప్ప, చాందానారాయణ ఖేడ్-మహమ్మద్ మజరుద్దీన్.

రాయచూరుజిల్లా: మన్వి-చన్నబసప్పబత్తేదార్, నంగావతి-మహంతయ్య, కొప్పాల్-మదన్లాల్ జైన్, రాయచూరు-యం. నాగప్ప.

హైదరాబాదుసిటీ: ముషీరాబాదు-వై. శివరామశాస్త్రి, సిటీ-వికార్ అహమ్మద్, చాదర్ ఘాట్-బి. సి. జైన్, శాలిబండ-డాక్టరు రూపకరన్, మలకపేట- నియమతుల్లా సూఫీ, కార్వాన్-అబూయూసఫ్, సోమాజీగూడ-యస్. బి. గిరి, బీగంబజార్-డి. కె. గోస్వామి, సికింద్రాబాదు-బి. యస్. మహాదేవసింగ్.

ప్రజా ప్రతినిధిసభకు

హైద్రాబాదు సోషలిస్టులు

హైదరాబాదు, నవంబరు 13: ప్రజాప్రతినిధి సభకు ఈ క్రింది వారిని తమ అభ్యర్థులుగా సోషలిస్టు పార్టీ వారు ఇవాళ ప్రకటించారు.

వికారాబాదు-యల్. నారాయణ, ఇబ్రహీంపట్నం- డాక్టరు ఆర్. వి, పుట్టపాత్రం, కరీంనగర్ - జె. గౌతమరావు, (రి) శ్రీమతి లీలావతి శాస్త్రి, వరంగల్లు- [illegible] పోమయాజులు, ఖమ్మం- రామానుజరావు, నిజామాబాదు- కాశీనాథరావు ముత్కాల్కర్, మహబూబ్‌నగర్- యం. రామిరెడ్డి, అదిలాబాదు- సి. మాధవరెడ్డి, హైదరాబాదు సిటీ- జి. యం. ఖాన్, బోరంగాబాదు- జి. వి. జోషీ, అంబాడ్- రషీకులా, నాందేడ్- యస్. యం. పిసోల్కర్.

మరి యిద్దరిపేర్లు రేపు ప్రకటిస్తారు. ప్రజా ప్రతినిధిసభకు గల 25 స్థానాలకు గాను 13 స్థానాలకు మాత్రమే సోషలిస్టులు పోటీచేయ నిశ్చయించారు.

పి. యస్. కుమార స్వామి రాజాగారి నామినేషన్ దాఖలు

శివకాశి, నవంబరు 13: ముఖ్యమంత్రి శ్రీ పి. యస్. కుమారస్వామి రాజాగారు నేడు శివకాశి అసెంబ్లీ నియోజకవర్గానికి శ్రీ యం. ఎస్. రాంగారిమన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు శ్రీవిల్లిపుత్తూరు నియోజకవర్గంనుండి కాంగ్రెసు తరఫున నామినేషన్ దాఖలుచేశారు.

జస్టిస్‌పార్టీ అభ్యర్థులు

మదరాసు, నవంబరు 13: జస్టిస్ పార్టీ తరఫున ఎన్నికల్లో పోటీచేయు అభ్యర్థులను నిర్ణయించుటకు జస్టిస్ పార్టీ ఎన్నిక కమిటీ మదరాసులో నవంబరు 15 న సమావేశమౌతుంది. అసెంబ్లీలో 50 స్థానాలకు పార్లమెంటులో 7 స్థానాలకు పార్టీ పోటీచేయవలచినట్లు తెలుస్తోంది. ఇతర నియోజకవర్గాల స్వతంత్ర అభ్యర్థులను కమ్యూనిస్టుపార్టీ, షెడ్యూలు జాతుల ఫెడరేషన్ అభ్యర్థులను బలపరచుటకు పార్టీ నిశ్చయించిందని కూడా పార్టీ నాయకులు ఒకరు తెలియజేశారు.

మదరాసు నగరం హార్బర్ నియోజకవర్గంలో ఫార్వర్డుబ్లాక్ అభ్యర్థిని పార్టీ బలపరుస్తుందని కూడా వారన్నారు.

ఆరాదాబాదులోయలోనూ ఉపాధ్యాయురాలుగా ఉన్న శ్రీమతి ఎ. కనకతిలి (భిమసేన గాంధేస్స) మదరాసు శాసనసభకు మైలాపూర్ నియోజకవర్గ స్థానంనుంచి అభ్యర్థిగా నామినేషన్ దాఖలుచేశారు.

ఎన్నికోద్యోగులకు శిక్షణప్రారంభం

కాంబ్రాకేమను కమిషనరుగారు ఈ వేళ సాయంత్రం వి. పి. హౌలులో, ఎన్నికల ప్రిసైడింగ్ ఆఫీసర్లుగా నియమించబడ్డ 180 మంది గెజిటెడ్ ఆఫీసర్లకు శిక్షణ తరగతిని నిర్వహించారు. అందులో ప్రజాప్రాతినిధ్య చట్టపు ముఖ్యాంశాలన్నిటినీ వివరించి, ఈ కింది విషయాలను సూచించారు.

వెనకటి ఎన్నికలు బాలట్ పెట్టెల రంగుకు ప్రాధాన్యతి ఇవ్వగా, ఈ తెడవ ఎన్నికలు చిహ్నాలకు ప్రాధాన్యతి ఇస్తున్నవి. పార్లమెంటుకూ, రాష్ట్రశాసనసభకూ ఎన్నికల ఏర్పాట్లు యావత్తునూ, లెక్కలతో సహా విడిగా జరిపించాలి.

బహుసభ్య నియోజకస్థానాల్లో (మద్రాసు స్థానిండ్ లైట్స్ ప్రాంతం ఒకటి) ఎందరు అభ్యర్థులు ఉంటే అన్ని వోటింగు కాగితాలు వోటర్లకు ఇస్తారు. షెడ్యూల్డ్ తరగతి అభ్యర్థి ఉన్నప్పుడు, ఆ అభ్యర్థి బాలట్ పెట్టె కూడా, నామినేషను దాఖలు అయిన వరసలో ఒకే గదిలో ఏర్పాటు చేయబడుతుంది. షెడ్యూలు తరగతి అభ్యర్థికి ఒక వోటు వేసి తీరాలన్న నియమం లేదు. అయితే ఒక్కొక్క పెట్టెలో ఒక్కొక్క వోటునే వేయాలి. అంతకన్నా ఎక్కువవేస్తే, ఆ వోట్లన్నీ కలిపి ఒకటిగానే లెక్కించబడతాయి.

శిక్షణ తరగతిలో చూపబడ్డ బాలట్ పెట్టెలు ఆల్విన్ కంపెనీ ఉక్కు పెట్టెలు. రాష్ట్రశాసనసభ పెట్టెలు గోధుమరంగులోనూ, పార్లమెంటు పెట్టెలు ఆకుపచ్చ, ముదురు ఆకుపచ్చ రంగులోనూ ఉన్నవి.

మంగళగిరి నియోజక వర్గంలో అభ్యర్థులు

